




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

మంగళవారం 20 అక్టోబర్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక : 162 | పేజీలు : 8




## ఎల్‌నినో పరిస్థితులపై
# కేబినెట్ సబ్‌కమిటీ

- రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ
- రూ.20వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీ కోసం విజ్ఞప్తి

హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితిని సమీక్షిస్తూ తగిన నిర్ణయాలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాటికి శ్రీహరి సభ్యులుగా కేబినెట్ సబ్‌కమిటీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం సలహాదారు, మాజీ సీఎస్ రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా కేబినెట్ సబ్‌కమిటీని సమన్వయం చేస్తూ అవసరమైన వివరాలు అందిస్తారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం - మిగతా3లో

# పొదుపు బాటలో ప్రభుత్వం!

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే

- శాంతి ప్రయత్నాలకు క్షిపణులే రష్యా సమాధానమన్న జెలెన్‌స్కీ
- రష్యా దాడికి తాము ఎదురుదాడి చేయాల్సి వస్తోందని వెల్లడి
- మిత్ర దేశాల నుంచి క్షిపణి హెచ్చరికలు అందలేదన్న ఉక్రెయిన్

## పైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్



- పైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్
- విమానాన్ని ప్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ
- ఆ సమయంలో విమానాన్ని కాపాడటంపైనే నా దృష్టి ఉంది
- దాడి తర్వాత ఏం జరిగిందో పూర్తిగా గుర్తులేదని వెల్లడి






## ఫ్యూచర్ సిటీకి
# భద్రతా భరోసా

- ఇబ్రహీంపట్నంలో నూతన కార్యాలయానికి శ్రీకారం..
- డీజీపీ సీవీ ఆనంద్, సీపీ తరుణ్ జోషి హాజరు
- 4,337 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించిన కమిషనరేట్ పరిధి..
- మూడు లా అండ్ ఆర్డర్ జోన్లు, 22 పోలీస్ స్టేషన్లు
- ఇబ్రహీంపట్నంలో కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం
- మూడు జోన్లు.. 22 పోలీస్ స్టేషన్లతో భద్రతా వ్యవస్థ



హైదరాబాద్

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీకి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో విస్తరించనున్న పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిషనరేట్ ప్రారంభంతో ఫ్యూచర్ సిటీ పరిసర - మిగతా3లో



## భూ వివాదాల శాశ్వత పరిష్కారమే
# ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారం
- సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో - మిగతా3లో

## భారత్ ఫ్రాన్స్ కాదు బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

- మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్
- పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది
- నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు
# నీటి మళ్లింపు ఆరోపణలు




- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
- స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

హైదరాబాద్

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. - మిగతా3లో



## ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుంది
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.
- పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం

# జగిత్యాల లో ఘనంగా బతుకమ్మ వేడుకలు







**జగిత్యాల,అక్టోబర్19,. అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకలు ఆదివారం రోజున వాడ వాడల ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని తులసినగర్, వాణి నగర్ విద్యానగర్ ,పోచమ్మవాడ పురానిపేట, జంబిగద్దె, అశోక్ నగర్, బ్రాహ్మణ వీధి, కృష్ణనగర్,రాంబజార్, శివవీధి తదితర ప్రాంతాలలో మహిళలు బతుకమ్మలతో ఆట పాటలు పాడి డిజె సౌండ్లతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ అంటే మన గౌరమ్మ, మన ఇంటి ఆడబిడ్డ, మన ఇలవేల్పు, తీరొక్క పూలతో మనసంతా పూల పరిమళమై పరుచుకున్న ఆడపడుచుల ఆత్మీయత ఈ బతుకమ్మ. బతుకునిచ్చే అమ్మ, మనందరిని బతికించే అమ్మ మన బతుకమ్మ. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకల ముగింపు రోజు సద్దుల బతుకమ్మ. ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు. కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సాంస్కృతి మన బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ, దేవీ దేవతలను అర్చించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని ఆడబిడ్డలు అన్నారు. సబ్బండ వర్గాలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైందని మహిళలు చెపుతున్నారు. పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తుందని అన్నారు. బతుకమ్మల నిమజ్జన సమయంలో స్వీయ జాగ్రత్తలతో పాటు, ప్రభుత్వ, మార్గదర్శకాలను పాటిస్తూ ఆనందోత్సహాలతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని అలాగే వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఏలినో ప్రభావం తగ్గి వర్షాలు కురవాలని ఆ జగన్మాత గౌరీదేవీని వేడుకున్నామని కొందరు మహిళమణులు మా ప్రతినిదికి తెలిపారు. అలాగే జిల్లా ప్రజలు,రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు ఈ సందర్భంగా ప్రార్ధించారు. అనంతరం కొందరు పట్టణంలోని చింతకుంట చెరువులో, గొల్లపల్లి రోడ్డులో గల తాతమ్మ వాగులో ,మోతె చెరువులో కండ్లపల్లి చెరువులో అలాగే వారి వారి ప్రాంతాలలోని దగ్గర చెరువుల్లో బతుకమ్మ నిమజ్జనం చేసి మహిళలు శుభాకాంక్షలు తెలుపుకొని పిండి ప్రసాదాలు పంపిణీ చేసుకున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుక అందజేసిన సర్పంచ్ స్వప్న

**తీదేడు గ్రామంలో మల్టీ పర్పస్ వర్కర్లకు నూతన వస్త్రాల పంపిణీ**

**కార్మికుల సేవలు మరువలేనివి.. వారి సంక్షేమమే మా లక్ష్యం: సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**



**చింతపల్లి అక్టోబర్ 19 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం):** విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని తీదేడు గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో మల్టీ పర్పస్ వర్కర్లు గ్రామ పంచాయతీకి వెన్నెముక లాంటి వారని పేర్కొన్నారు. ఎండ, వాన అనే తేడా లేకుండా గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ సంతోషాన్ని, ఆత్మీయతను, ప్రేమాభిమానాలను పంచుకునే పండుగ అని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిత్యం కష్టపడే సిబ్బంది కూడా తమ కుటుంబాలతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో, వారి సేవలను గుర్తించి గౌరవించాలనే సంకల్పంతో నూతన వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదు, గ్రామం పరిశుభ్రంగా ఉండటం, ప్రజలకు మెరుగైన సేవలు అందడం, ఆ సేవల వెనుక నిరంతరం శ్రమించే ప్రతి కార్మికుడికి తగిన గౌరవం లభించడం కూడా నిజమైన అభివృద్ధిలో భాగమేనని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కష్టాన్ని గుర్తించడం, వారిని ఆత్మీయంగా ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ, అందరి సహకారంతో మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, రెడ్డి పద్మ పరమేష్, మర్ల యాదగిరి యాదవ్, గ్రామస్తులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, వీరమల్ల వెంకటయ్య, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు సందె ఎల్లయ్య, ఐతమోని భరత్, వంకేశ్వరం శ్రీకాంత్, రాశిక మల్లయ్య, కొనెడ్డి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## తోటకూర జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చేర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణరెడ్డి....



**శామీర్ పేట అక్టోబర్ 19 (అక్షర రేఖ)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం బోడుప్పల్‌లోని దేవి కన్వెన్షన్ హాల్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి అలియబాద్ మున్సిపల్ చేర్పర్సన్ కంఠం శిరీష కృష్ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తోటకూర వజ్రష్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్రష్ యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజా సేవలో నిరంతరం ముందడుగు వేస్తూ, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వజ్రష్ యాదవ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ వేడుకల్లో అలియబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వజ్రష్ యాదవ్‌కు ప్రత్యక్ష శుభాకాంక్షలు అందజేశారు.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు వద్యు రమేష్

**సూర్యాపేటలో దసరా శుభాకాంక్షలు**

**తెలిపిన దేవరకొండ నియోజకవర్గ నాయకులు**

**శాలువాతో ఘన సత్కారం -**

**ఆత్మీయంగా పలకరించిన జగదీశ్ రెడ్డి**



**సూర్యాపేట అక్టోబర్ 19 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం):** దసరా పండుగను పురస్కరించుకుని సూర్యాపేట శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యులు గౌ. శ్రీ గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారిని సూర్యాపేటలోని ఆయన నివాసంలో దీ=ా దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్యు రమేష్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వద్యు రమేష్ గారు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం వద్యు రమేష్ గారు మాట్లాడుతూ, జగదీశ్ రెడ్డి గారి హయాంలో సూర్యాపేట జిల్లా అభివృద్ధి పరుగులు పెట్టిందని, ఆయన నాయకత్వం తమకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. దీ=ా పార్టీ అధినేత కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, పార్టీ బలోపేతానికి తామంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతంపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గారు వద్యు రమేష్ గారిని ఆత్మీయంగా పలకరించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## మీడియా ముసుగులో వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి!



డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనపై నిష్పాక్షిక విచారణకు విజ్ఞప్తి బాధ్యులుగా తేలిన రిపోర్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అమరావతి : మీడియా పేరుతో అధికారులను, వ్యాపారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పాల్వంచ డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన రిపోర్టర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన మీడియా.. వాటిని ప్రోత్సహించే సాధనంగా మారడం బాధాకరమన్నారు. కొద్దిమంది అనైతిక చర్యలకు మొత్తం మీడియా వ్యవస్థను, నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులను నిందించడం సరికాదని స్పష్టం చేశారు. మీడియా గుర్తింపును అడ్డుపెట్టుకుని బెదిరింపులు, వసూళ్లకు పాల్పడేవారిపై సంబంధిత యాజమాన్యాలు, అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మీడియా రంగంలో వృత్తిపరమైన అర్హతలు, నైతిక విలువలు, జవాబుదారీతనం పెంపొందించేందుకు జర్నలిస్టు సంఘాలు, మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వం కలిసి స్వయం నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఇలాంటి చర్యలు కొనసాగితే మీడియాపై ప్రజల విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరించారు. "వసూళ్లకు వేదిక కాదు మీడియా.. విలువలకు నిలయం కావాలి! ప్రజలను, బాధితులను ఆదుకోవడానికి ముందుకు రండి. బ్రతికించడానికి రండి.. బ్రతుకుదెరువుకు మీడియాను అడ్డుపెట్టుకోవద్దు" అని మేడవరపు రంగనాయకులు హితవు పలికారు.

## నిరుపేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు




**జగిత్యాల,అక్టోబర్19, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణములోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 9 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శస్త్రచికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు, మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, డాక్టర్ విజయ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ దేవిని దర్శించుకున్న...

**ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్**



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 19(అక్షర రేఖ) :** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అలంపూర్ జోగులాంబ దేవిని సోమవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇన్.హరినాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో న్యాయమూర్తికి, ఆయన కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం జస్టిస్ ఎన్.హరినాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించారు.దసరా శరన్నవరాత్రుల పవిత్ర సందర్భంగా ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి,ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు సంప్రదాయ ప్రకారం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలంపూర్ ఆలయ ఈ.ఓ దీప్తి,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రధానం**

**మొదటి బహుమతి ఒక గ్రాం బంగారం మేకల రేణుకకు**

**రెండవ బహుమతి 20 గ్రాముల వెండి నల్లవల్లి అరుణకు**

**మూడవ బహుమతి పది గ్రాముల వెండి మేకల కల్పనకు**



**శామీర్ పేట అక్టోబర్ 19 (అక్షర రేఖ)...** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ షామీర్పేట లో సద్దుల బతుకమ్మ సంబరాలు స్థానిక మాజీ సర్పంచ్ బత్తుల కిశోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉత్తమ బహుమతులకు కిషోర్ యాదవ్ గోల్డ్ సిల్వర్ బహుమతులను అందజేశారు. అలాగే ఎనిమిది మందికి చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ కొండ నరసింహారెడ్డి, ఎస్సై శశివర్ధన్ రెడ్డిలు హాజరై మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిసరి మైపాల్ రెడ్డి, శామీర్ పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ గౌడ్, స్థానిక నాయకులు వైయస్ గౌడ్, డి సాయిబాబా, అఫ్జల్ ఖాన్ ముజీబ్, మేకల ఆంజనేయులు, బుర్క వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మౌనిక కి రూ.2 లక్షల ఎల్వోసీ అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



**జగిత్యాల/రాయికల్,అక్టోబరు19 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బి. మౌనిక (అల్లిపూర్)గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ, చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెంటనే స్పందించి, సీఎం సహాయనిధి ద్వారా మౌనిక చికిత్స కోసం రూ. 2 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించి జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మౌనిక కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల విలువైన సీఎం సహాయనిధి ఎల్వోసీని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మోనికా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వెంట నాయకులు సమిండ్ల శ్రీనివాస్, గంగాధర్, జహంగీర్, తదితరులు ఉన్నారు.

# నూకపెల్లి శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా చండి హోమం.

**--పట్టణములోని పలు దుర్గాదేవి మండపంలలో చండి హోమాలు,అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**

**--అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే.**





**జగిత్యాల, అక్టోబర్19 అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణానికి అతి సమీపంలో నూకపెల్లి గుట్టపై కోలువై ఉన్న చదువుల తల్లి శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఈ చండి హోమం కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఛైర్మన్ బండారి కమలాకర్ రావు దంపతులు మాట్లాడుతూ దేశంలోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు,జగిత్యాల నియోజకవర్గ ప్రజలపై జగన్మాత దుర్గా దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ ఫౌండర్ చైర్మన్ మాజి ఎమ్మెల్సీ బండారి కమలాకర్ రావు అమ్మవారిని వేడుకున్నారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగానూకపెల్లి శ్రీ సరస్వతి దేవి ఆలయంలో సోమవారం రోజున ప్రత్యేక పూజలు ,చండీ హోమంని భక్తుల చే అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ఛైర్మన్ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు, భక్తులు నియమ నిష్ఠలతో, ప్రశాంత వాతావరణంలో భక్తిభావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే ప్రతి ఒక్కరి జీవితం సుభిక్షంగా ఉంటుందని వారు తెలిపారు.హోమం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఆచారము ఇది అగ్నికి ఆహుతులు ఇవ్వడం ద్వారా నిర్వహించబడుతుంది. ఇది సాధారణంగా దేవతలను ప్రసన్న చేసుకోవడానికి ఆశీర్వాదాలు పొందడానికి చేస్తుంటారు. హోమం యొక్క విశిష్టత హోమం చేయడంవల్ల అగ్ని ద్వారా మానవుల మాలిన్యాలను పోగొట్టి వారి పవిత్రతను చేస్తుందని ప్రజలు నమ్ముతారు అలాగే హోమము దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి వారి ఆశీర్వాదాలు పొందడానికి నిర్వహిస్తుంటారు.ఈ హోమం చేయడం ద్వారా సకల సౌఖ్యాలు ఆరోగ్యం ఐశ్వర్య అభివృద్ధి మానసిక ప్రశాంతతను ఇస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసంగా భావిస్తారు. హోమాలలో చండీ హోమము దుర్గాదేవిని ప్రసన్నం చేసుకోవడానికి నిర్వహించబడుతుంది. ఈ చండీ యాగం వలన ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారి సన్నిధిలలో ప్రతి దసరా నవరాత్రుల్లో చేస్తుంటారుదహోమం అంటే "పూర్వజన్మ కృతం పాపం వ్యాధిరూపేణ పీడ్యతే తచ్ఛాంతిఃఔషధైఃదానైఃజపహోమ క్రియాదిభిః" శారీరక, మానసిక లోపాలకు శాంతిగా ఔషధాలు తీసుకోవడం, దానాలు-జపాలు-హోమాలు చేయడం హిందువుల సంప్రదాయం.వీటన్నింటిలో ముఖ్యమైనది హోమ ప్రక్రియ.దీన్నే జ్యోతిర్వైద్యం అని కూడా అంటారు. గ్రహాల హోమంలో ఉపయోగించే వస్తువులు ఒక్కో గ్రహానికి వేరు వేరు వృక్షాల సమిధలతో హోమం చేస్తే జాతకంలో ఆ గ్రహాల ప్రభావం తగ్గడం మాత్రమే కాదుసంపూర్ణ ఆరోగ్యవంతులవుతారు. రవి తెల్లజిల్లేడు సమిధలతో రవికి హోమం చేస్తే.. వాత, కఫ వ్యాధులు తగ్గుతాయి. కళ్ళకి సంబంధించిన అనారోగ్యం నయమవుతుంది. కోప స్వభావం తగ్గుతుంది. ఆయుర్వేదం ప్రకారం తెల్లజిల్లేడుకి కుష్టు వ్యాధిని నివారించే శక్తి ఉంది. వాస్తు దోషాలు కూడా నయమవుతాయి. చంద్రుడు మోదుగ సమిధలతో చంద్రుడికి హోమం చేస్తే ఆలోచనా విధానంలో మార్పులుంటాయి. సుఖవ్యాధులు దరిచేరవు. మోదుగాకును మెత్తగా నూరి పాలలో వేసుకుని తాగితే.. స్త్రీలకు ఋతుసంబంధ సమస్యలు,గర్భ సంబంధ సమస్యలు ఉండవు.మోదుగ పువ్వులు,గింజలు ఎండబెట్టి నీటిలో ఒక పావు చెంచా వేసి మరిగించి తాగితే సన్నబడతారట .జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచే శక్తి కూడా మోదుగకు ఉందంటారు ఆయుర్వేద వైద్యులు. కుజుడు కుజుడికి చంద్ర సమిధలతో హోమం చేస్తారు. ఈ పొగ పీల్చడం వల్ల ఎర్రరక్త కణాల ఇబ్బందులు,ఎముకల బలహీనత తగ్గుతుంది. పచ్చి పోక చెక్కలు కషాయం పెట్టి సేవిస్తే మదుమేహం, కోపస్వభావం తగ్గుతుంది. బుధుడుఉత్తరేణి సమిధతో హోమం చేస్తే చర్మ వ్యాధులు తగ్గుతాయి. జీర్ణ సంభంధ సమస్యలు ఉండవు. ఉత్తరేణి పుల్లతో నిత్యం దంతధావనం చేస్తే పళ్లు స్ట్రాంగ్ గా ఉంటాయి. ఉత్తరేణి ఆకులు,గింజలు పొగ వేసి పీలిస్తే దీర్ఘ కాలంగా ఉన్న దగ్గు,జలుబు,ఆయాసం తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతారు గురువు రావి సమిధలతో హోమంచేస్తే సంతాన దోషాలు తొలగిపోతాయి. రావి చెక్క కషాయాన్ని తేనెలో కలిపి తీసుకుంటే రక్తంలో దోషాలు తొలగిపోతాయి, కాలేయ సమస్యలు ఉండవు, వివిధ కఫ దోషాలు పోతాయి శుక్రుడు మేడి చెట్టు సమిధలతో శుక్రుడికి హోమంచేస్తే వివాహ సమస్యలు,వైవాహిక సంబంధ సమస్యలు ఉండవు. మోడిపండులో విత్తనాలు పొడిచేసి తేనెతో కలపి తీసుకుంటే మధుమేహం దరిచేరదు. శని జమ్మి సమిధలతో హోమంచేస్తే అప మృత్యు భయం తొలగి పోతుంది.దీర్ఘకాల అనారోగ్యాలుండవు. శమీ వృక్ష గాలి శరీరానికి తగిలితే శారీరక ఇబ్బందులు తొలగిపోతాయి. అందుకే నిత్యం శమీవృక్షానికి ప్రదిక్షిణలు చేస్తే అనారోగ్య సమస్యలుండవంటారు. రాహువు గరికలతో హోమంచేస్తే ఇంటిలో నరదృష్టి తొలగిపోయి సర్ప సంభంద దోషాలు తొలగిపోతాయి. గరిక రసాన్ని గజ్జి,చర్మంపైన ఉన్న కురుపులపై రాస్తే చర్మరోగాలుండవు. దెబ్బతగిలి రక్తం కారుతున్నప్పుడు గరిక రసాన్ని పిండితే రక్తం ఆగి పోతుంది. కేతువుదర్భలతో హోమం చేస్తే కాలసర్పదోషం తొలగిపోతుంది. దర్భలు మూర్ఛ రోగాన్ని తగ్గిస్తాయివాస్తవానికి జాతకంలో, ఇంట్లో సమస్యలకు చాలామంది దేవాలయంలో హోమాలు చేయిస్తారు...కానీ.. ఆహోమాలు ఇంట్లో చేసినప్పుడే అధిక ఫలం ఉంటుంది. ఏ ఇంట్లో ఇబ్బంది ఉంటే అక్కడే హోమం చేయడం ప్రత్యక్షంగా ఆరోగ్యానికి, పరోక్షంగా నవగ్రహాలపై ప్రభావం చూపుతుందంటారు పండితులు.ఈ చండి హోమం కార్యక్రమంను అర్చకులు కేతరాజులక్ష్మినర్సింహారాజు, కార్యక్రమంలోకొత్తపెల్లి నరేష్ రావు దంపతులు, బెతిని జలెందర్ దంపతులు, పోట్లపెళ్ళి మహేశ్వర్ రావు దంపతులు, నగమల్ల రమేష్ దంపతులు, బలమూరి మహేశ్వర్ రావు దంపతులు ఆలయ కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు, ఎలిమిల్ల సత్తయ్య, గంప రాములు, కాలాగిరి బాపురెడ్డి, చకినం ప్రసాద్, ఏన్నాకుల శ్రీనివాస్, బోనగిరి సురేష్, వెన్నమనేని కృష్ణారావు ,పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన వేడుకలు.....

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్**



**శామీర్‌పేట,అక్టోబర్ అక్టోబర్ 19 శామీర్ పేట అక్టోబర్ 19 (అక్షర రేఖ)** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం తుంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవలందిస్తూ రాజకీయ రంగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## రాజరాజేశ్వరిదేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు

ఘనంగా ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు





**శామీర్ పేట, అక్టోబర్ 19 (అక్షర రేఖ) :** శ్రీగాయత్రి మహాక్షేత్రంలో కన్నుల పండవగా, అంగరంగ వైభోగంగా శరన్నవరాత్రోత్సవాలు ముగిసాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యజనోద్ధారక డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణల మధ్య నిర్వహిస్తున్నారు. సోమవారం తొమ్మిదో వ రోజు అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం గణపతి పూజ, అనంతరం అమ్మ వారికి ఉపనిషత్పూర్వక అభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేదపారాయణం, చండీ సప్తశతీపారాయణ, చండీ హోమం, దేవి భాగవత పారాయణము, శ్రీ చక్ర నవవర్ణార్చన, త్రికాల సహస్ర నామార్చనలు, తీర్థప్రసాద వితరణ చేశారు. సాయంత్రం వేదస్వస్తి, హారతి, మంత్రపూష్పము, దర్బారు సేవ, గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన చండీ హోమమ్ ను పూర్ణాహుతి గావించారు. చివరి రోజు వనదుర్గా యంత్రం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వినియోగం జరిపారు. ఈ పూజల్లో ఉమ్మడి మండలం భక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం పండిత సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్

**అవార్డ్సులో అలియాబాద్ మున్సిపాలిటీకి ద్వితీయ బహుమతి**

**రూ.2 లక్షల చెక్కు అందుకున్న చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**






**శామీర్ పేట అక్టోబర్ 19 (అక్షర రేఖ):** బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్--2026లో అలియాబాద్ మున్సిపాలిటీ ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అవార్డును అందుకోవడంతో పాటు, రూ.2 లక్షల చెక్కును స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీకి ద్వితీయ బహుమతి రావడం గర్వకారణమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ వైభవాన్ని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ పురస్కారం మున్సిపాలిటీకి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులోనూ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీకి ద్వితీయ బహుమతి లభించడంపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించిన మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ**



**శామీర్ పేట, అక్టోబర్ 19 (అక్షర రేఖ) :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకులు మృతి చెందిన సంఘటన జీనోం వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ గురువయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సుమిత్ కుల్లు (22), కాస్మోస్ మార్కి (22) లు ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ శామీర్ పేట మండలం అలియాబాద్ లో నివాసముంటున్నారు. ఆదివారం వారు పనిచేసే కంపెనీలో దసరా పూజలు జరగగా అందులో పాల్గొన్నారు. తోటి మిత్రులు మిత్రులు 4 గంటలకే తిరిగి ఇంటికి రాగా సుమిత్ కుల్లు, కాస్మోస్ మార్కిలు రాత్రి 9 గంటలకు రూమ్ కి వచ్చారు. బిర్యానీ కావాలని తోటి మిత్రులకు చెప్పారు. వారు మజీద్ పూర్ లోని బావర్చి హోటల్ కు వెళ్లి బిర్యానీ తీసుకొని వచ్చి తినమని కోరగా ఐదు నిమిషాల్లో వచ్చి తింటామని చెప్పి అర్ 15 యమహా బైక్ పై బయటకు వెళ్లారు. కొద్దిసేపటికే అలియాబాద్ కు చెందిన వారు వారి రూమ్ కు వచ్చి బృందా కన్వెన్షన్ సమీపంలో మీ మిత్రులకు రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. అక్కడికి వెళ్లి చూచేసరికి బైక్ వేగంగా వచ్చి చెట్టును ఢీకొట్టడంతో సుమిత్ కుల్లు, కాస్మోస్ మార్కిలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా సోమవారం మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ లు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ మేరకు జీనోం వ్యాలీ ఇన్స్పెక్టర్ గురవయ్య గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన అలియబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి. రమేష్**



**శామీర్ పేట అక్టోబర్ 19(అక్షర రేఖ)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్‌లోని దేవి కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుండాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించడం జరిగింది. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతూ, ప్రజల మన్ననలు పొందాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, నాయకులు తుంకి భిక్షపతి, కొమ్ము. వినోద్ కుమార్, ఏ. భాస్కర్ గౌడ్, కోడూరు దినేష్, బండారి బాబు, గురుకుల సాయి కృష్ణ యాదవ్, ఊరడి వెంకటేష్, బండి సతీష్, ముద్దం రాఘవ రెడ్డి,ఎన్. వెంకటయ్య, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా దసరా పండుగ దుర్గాష్టమి వేడుకలు

**వాహన పూజలు నిర్వహించిన చైర్‌పర్సన్:కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట అక్టోబర్ 19 (అక్షర రేఖ)** అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో దసరా పండుగ, దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి చెందిన అన్ని వాహనాలకు సాంప్రదాయబద్ధంగా వాహన పూజలు నిర్వహించి, ప్రజలకు మరియు మున్సిపల్ సిబ్బందికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కందం శిరీష కృష్ణారెడ్డి పాల్గొని, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు నిరంతరాయంగా సేవలందిస్తున్న పారిశుద్ధ్య వాహనాలు, ఇతర అధికారిక వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, శ్రేయస్సు, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం, పట్టణ పరిశుభ్రతను కాపాడటం వంటి విధుల్లో వాహనాలు మరియు సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వాహనాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి, కార్యాలయ సిబ్బందికి దసరా పండుగ, దుర్గాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్సులో చిన్నారి యంసాని వనీషా ప్రతిభ





**శామీర్ పేట అక్టోబర్19 (అక్షర రేఖ):** చిన్న వయసులోనే అద్భుత నృత్య ప్రతిభను కనబరిచి ఐదేళ్ల చిన్నారి యాంసాని వనీషా అందరి ప్రశంసలు అందుకున్నారు. శామీర్ పేట మండలం, తూంకుంట మాజీ సర్పంచ్ యాంసాని సురేష్ గుప్తా అనురాధ దంపతుల మనవరాలైన కు వనీషా ఇటీవల సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఫ్యూచర్ టీచర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమంలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. రెండు గంటల పాటు నిరంతరాయంగా నిర్వహించిన శివార్పణం నృత్య ప్రదర్శనలో భాగంగా 80 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సినీ నటి మంజు భార్గవి చేతుల మీదుగా అవార్డు అందుకున్న వనిషా: ఈ సందర్భంగా వనీషా అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆ చిన్నారి ప్రతిభకు గుర్తింపుగా సినీనటి మంజు భార్గవి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. చిన్న వయసులోనే నృత్యంపై ఆసక్తి, పట్టుదలతో ప్రదర్శన ఇచ్చిన వనీషాను పలువురు అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఫ్యూచర్ టీచర్ అకాడమీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. చిన్నారి వనీషా సాధించిన ఈ గుర్తింపు తూంకుంట ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

## అలియబాద్ మున్సిపల్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన చేరేపర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్

**శామీర్ పేట అక్టోబర్ 19 (అక్షర రేఖ)**



విజయదశమి (దసరా) పండగ సందర్భంగా అలియబాద్ మున్సిపల్ ప్రజలందరికీ మున్సిపల్ చేర్పర్సన్ కంఠం శిరీష కృష్ణరెడ్డి హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేర్పర్సన్ మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులను, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఈ పండుగను శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య, సోదరభావంతో జరుపుకోవాలని, ప్రతి అడుగు విజయవంతం కావాలని కోరుకున్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

కిలారు అనిల్ కుమార్




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 19** ఖమ్మం జిల్లా ప్రజలందరికీ దసరా విజయదశమి శుభాకాంక్షలు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని, ప్రతి ఒక్కరి ఆశయాలు నెరవేరాలని, ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను. ఖమ్మం జిల్లా ప్రజలందరికీ దసరా మరియు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు కిలారు అనిల్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీద

## హబ్సిపూర్ లో వరి పొలాల సందర్శన



**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 19 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల రూరల్ మండలశీ లోని హబ్సిపూర్ గ్రామశీలో వరి పొలాలను రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. ఐ తిరుపతి, శాస్త్రవేత్త సందర్శించడం జరిగింది. ఈ క్షేత సందర్శనలో రెల్ల రాల్చు పురుగు ఉధృతిని గమనించడం జరిగింది. ఈ పురుగు ఉదయం పూట వరి దుబ్బులలో ఉండి రాత్రి పూట కంకి పైకి ఎగబ్రాకి గొలుసులను కొరికి కత్తిరిస్తుంది. ఇలా చేయడం వలన గొలుసులు గింజలు దుబ్బుల దగ్గరగా గుంపులుగా పడిపోయి విపరీతంగా పంట నష్టం జరగడానికి అవకాశం ఉంటుంది. కావున రైతు సోదరులు పొలం లోనికి వెళ్లి దుబ్బుల మధ్యలో పురుగు ఉనికిని గుర్తుంచి సమయానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఈ పురుగు నివారణకు గింజ నిండుకునే దశలో వుంటే నీళ్లు పెట్టి కొట్టుకుపోయేలాగా చేయొచ్చు లేదా పురుగు మందులైన ప్రోఫేనోఫాస్ 2మి. లీ /లి లేదా నోవోల్యూరాన్ ం ఇమామేక్టిన్ బెంజాయేట్ 1.5 మి. లి/ లి పిచికారీ చేయాలి.

## ఘనంగా తులసినగర్ సద్దుల బతుకమ్మ.

--వెల్లి రా గౌరమ్మ ,మళ్ళీ రా గౌరమ్మ అంటూ ఉత్సహాం గా బతుకమ్మా ఆడుకున్న మహిళలు.





**జగిత్యాల ,అక్టోబర్ 19, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణములోని తులసినగర్లో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను2026 అక్టోబర్ 18 ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు చిహ్నంగా మహిళలు కొలిచే సద్దుల బతుకమ్మ పండుగను జగిత్యాల పట్టణం తులసి నగర్ లో ఆదివారం రోజున మహిళలు కన్నుల పండుగలా జరుపుకున్నారు. మహిళలు తంగేడు, గునుగ, పట్టకుచ్చు, తీరొక్క పూలతో అందంగా పేర్చిన మధ్యలో గౌరమ్మను ఉంచిన బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్ళల్లో ఉంచి బతుకమ్మ, కోలాటాలు ఆడారు. తులసినగర్ లోని బతుకమ్మలను నరసింహ స్వామి టెంపుల్ , ఆవరణలో వుంచి డి జే సౌండ్స్ లేకుండా సంప్రదాయం గా ఆడి పాడగా అదీ చూపరు లను ఆకట్టుకుంది. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా తరలివెళ్ళి లింగంపేటచేరువు కుంటలో నిమజ్జనం చేస్తూ పోయిరా గౌరమ్మ.. పోయిరా.. అంటు పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు సత్తిపిండిని ఒకరికి ఒకరు అందించుకొని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా 6 వార్డ్ లీలా సుందరయ్య నగర్ నందు బతుకమ్మ వేడుకలలో ఘనంగా దసరా పండుగ దుర్గాష్టమి

పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 19** వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో దసరా పండుగ, దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా వాహన పూజలు నిర్వహించి, ప్రజలకు మరియు మున్సిపల్ సిబ్బందికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ కాబా చంద్రకళ మురళీకృష్ణ పాల్గొని, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు నిరంతరాయంగా సేవలందిస్తున్న పారిశుద్ధ్య వాహనాలు, ఇతర అధికారిక వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, శ్రేయస్సు, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం, పట్టణ పరిశుభ్రతను కాపాడటం వంటి విధుల్లో వాహనాలు మరియు సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వాహనాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బందికి దసరా పండుగ, దుర్గాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగర్ల హనుమంతరావు



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 19** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ.. విజయదశమి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరగర్ల హనుమంతరావు

## గంజాయి అక్రమ రవాణా పై పోలీసుల ఉక్కు పాదం.. 5,232 కిలోల ఎండు గంజాయి స్వాధీనం..

-జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్




**రెబ్బెన, (అక్షర రేఖ) :** కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద రెబ్బెన పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 5.232 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.7లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుల వివరాలు..జుమ్ముర్ గెయిన్(33), భర్త సురంజన్ గెయిన్, వృత్తి గృహిణి. 11 నంబర్, ఈస్గాం కి చెందిన ఆమె ప్రస్తుతం క్యూ.నెం.68, కాగజ్‌నగర్‌లో నివాసం ఉంటుందని, సురంజన్ గెయిన్ (46), తండ్రి అమియా గెయిన్,వృత్తి ఎస్పిఎం ఉద్యోగి, 11 నంబర్, ఈస్గాం కి చెందిన అతను ,ప్రస్తుతం క్యూ.నెం.68,కాగజ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. నేరానికి సంబంధించిన వివరాలు.. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం జూమూరు గైన్ ఒడిశాకు వెళ్లి, పింటూ అనే వ్యక్తి వద్ద నుంచి రూ.15,000కు 5.232 కిలోల గంజాయిని కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం గంజాయిని తీసుకుని కాగజ్‌నగర్‌కు తిరిగి వచ్చినట్లు తెలిపారు.జూమూరు గైన్ మంచిర్యాల వైపు ప్రయాణిస్తుండగా,ఆమె భర్త అమియ గేయిన్ స్కూటర్‌పై ఆమె కోసం వేచి ఉండి, గంజాయిని స్వీకరించి కాగజ్‌నగర్‌లోని వారి నివాసానికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. విశ్వసనీయ సమాచారం మేరకు రెబ్బెన పోలీసులు కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టి, అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరినీ అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 5.232 కిలోల గంజాయి లభించింది. స్వాధీనం చేసుకున్నవి.. - 5.232 కిలోల ఎండు గంజాయి -- విలువ సుమారు రూ.2.5 లక్షలు, 2 మొబైల్ ఫోన్లు, స్కూటర్ నెం. టీజీ 20ఏ 1148 ఇతర వ్యక్తుల పాత్రపై దర్యాప్తు.. ఈ గంజాయి సరఫరా వ్యవహారంలో ఏ3 పింటూ (ఒడిశా), ఏ4 మున్నీ (మంచిర్యాల), ఏ5 చంద్రశేఖర్ (జైపూర్), ఏ6 రాజు (జైపూర్) తదితరుల పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.గంజాయి ఎక్కడి నుంచి సేకరించబడింది, ఎవరెవరికి సరఫరా చేయాల్సి ఉంది, అక్రమ రవాణా వెనుక ఉన్న ఇతర వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అనే అంశాలపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసులో గంజాయి అక్రమ రవాణాను గుర్తించి, నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని స్వాధీనం చేసుకున్న ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, ఇంచార్జ్ వాంకిడి సీఐ వేణుగోపాల్, రెబ్బెన ఎస్ఐ వెంకటకృష్ణ, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నితికా పంత్ అభినందించారు. జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

## కుమ్మరిపెల్లి లో ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర...



**రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద శ్రీ దుర్గానవరాత్రి ఉత్సవాలలో తొమ్మిదవ రోజు సోమవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, వేద పండితులు మరింగంటి రామగోపాలచార్యులు, రాజోజి సాయిరాంచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం, నామము అందరికి చేర్చడం, తద్వారా దేశానికి ధర్మానికి శ్రీరామ రక్ష కై కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర కుమ్మరిపెల్లి రావడం అదృష్టమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, కొడిమ్యాల శేఖర్, రవి, శేఖర్, హరీష్, మనోజ్, సాయి, అజయ్, బాలు, నరేష్, శ్రీధర్, సుమ, లావణ్య, తేజ, సుష్మ, జ్యోతి, రజిత, సుజాత, లక్ష్మి, లత భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు...

పీసీసీ ప్రధాన కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి



**శామీర్ పేట అక్టోబర్ 19(అక్షర రేఖ)** మేడ్చల్--మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం బోడుప్పల్‌లోని దేవి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకలకు రాష్ట్ర పీసీసీ ప్రధానకార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి హాజరై వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాను. వజ్రేష్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు తెలిపారు.

## సింగరావు పెట్ గ్రామ వీధులలో ఘనంగా దేవుని శావ

అడుగు అడుగున మంగళ హారతులతో స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**రాయికల్ సింగరావు పెట్,జగిత్యాల, అక్టోబర్19, అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని సింగరావ్ పెట్ గ్రామంలో నవరాత్రుల సందర్భంగా హోమం కార్యక్రమం తరువాత ఉత్సవ విగ్రహాలచే దేవుని శావ కార్యక్రమంను అర్చకులు అభి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగరావ్ పెట్ సర్పంచ్ కిష్ట మూర్తి,అలాగే బర్కం కిట్ట మూర్తి విజయ, మధు ఎడమలవిజయ,గ్రామ కరోబర్ శంకర్ సమితి సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్...



**శామీర్ పేట అక్టోబర్ 19(అక్షర రేఖ)** మేడ్చల్--మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం బోడుప్పల్‌లోని దేవి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకలకు పొన్నాల మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ హాజరై వారికి బారి గజమాల వేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వజ్రేష్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు తెలిపారు.

## ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 19** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ.. విజయదశమి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ

## మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 19** మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మరియు మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పొట్ల నాగేశ్వరరావు పాల్గొని గ్రామాలలో 2023కి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారికి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేర్పించే దాంట్లో కాంగ్రెస్ పార్టీకి మండల ప్రెసిడెంట్లు ఎస్ఐఆర్ మండల ఇన్చార్జిలు బూత్ లెవెల్ బిఎల్ఎ లు పాల్గొని ముమ్మరంగా ఓట్లను చేర్పించేందుకు స్వచ్ఛందంగా హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల ప్రెసిడెంట్లు జిల్లా సెక్రటరీలు ఎస్ ఐ ఆర్ మండల ఇన్చార్జులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన







ఎల్ నినో ప్రభావం పొంచి ఉన్నందున..

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ – 19**ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ (22వ వార్డు)లో రూ. 2.5 కోట్లతో నిర్మించే గిరిజన సంక్షేమ శాఖ బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవన నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి సోమవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, త్వరలోనే బాలికల హాస్టల్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అన్నారు. వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర పరిణామాలతో రాష్ట్రంలో ఎల్నినో ముప్పు పొంచి ఉందని, సాగునీటికి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా ఇప్పటినుంచే అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇప్పటికే రైతులు వేసిన పంటకు నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ కొరత కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వరి, మొక్కజొన్న వంటి నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలు సాగుచేయవద్దని, నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు సాగుచేయాలని అన్నారు. ప్రజలంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్ :** సింగరేణి చుట్టూ రాజకీయాలు వేడెక్కాయి. సింగరేణిని దెబ్బతీస్తున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. సింగరేణిలో నెలకొన్న నష్టాలకు, ప్రస్తుత దుస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా? ప్రభుత్వ వైఫల్యాలే సింగరేణి దుస్థితికి కారణమని కేటీఆర్ విమర్శిస్తున్నారు. సుమారు 3,000 కోట్ల రూపాయల బొగ్గు దిగుమతి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అయితే సింగరేణి అంశంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం, విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుంటూ ఉండడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం గ్రేడ్–9 బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై సీబీఐ, ఈడీ లేదా ఐటీ విభాగాలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల సుమారు 3,000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగే అవకాశం ఉందని చెప్పారు. లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్ డెసిషన్స్‌లో భారీగా కమిషన్లు చేతులు మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో సింగరేణి ద్వారా సరఫరా కావాల్సిన బొగ్గును క్రమంగా తగ్గించి, విదేశీ దిగుమతుల వైపు మొగ్గు చూపేలా ప్లాన్ చేసారని ఆయన మండిపడ్డారు. సింగరేణి ఉత్పత్తి 2023–24లో సుమారు 70.02 మిలియన్ టన్నుల నుంచి 2025–26 నాటికి 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని, సంస్థ రావాల్సిన బకాయిలు, చెల్లింపులపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా స్పందించారు. విదేశీ బొగ్గు దిగుమతి వ్యవహారంపై ఏ దర్యాప్తు సంస్థతోనైనా విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే యాదాద్రి ప్లాంట్ కోసం విదేశాల నుంచి గ్రేడ్–9 బొగ్గును దిగుమతి చేసుకునేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన ఆధారాలతో సహా వివరించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సింగరేణి సంస్థను

## ఖమ్మం జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం జిల్ల బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 19** ఖమ్మం జిల్లా ప్రజలందరికీ దసరా విజయదశమి శుభాకాంక్షలు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని, ప్రతి ఒక్కరి ఆశయాలు నెరవేరాలని, ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను. ఖమ్మం జిల్లా ప్రజలందరికీ దసరా మరియు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్




## పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు అందజేసిన సర్పంచ్

గోడుకొండ్ల గ్రామ పంచాయతీలో కార్మికులు, వాటర్ మెన్ లకు

నూతన వస్త్రాలు, వంట సామాగ్రి పంపిణీ

కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ కాశగోని వెంకటయ్య



**చింతపల్లి అక్టోబర్ 19 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం):** విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు మరియు వాటర్ మెన్ లకు గ్రామ సర్పంచ్ గౌరవ శ్రీ కాశగోని వెంకటయ్య నూతన వస్త్రాలు మరియు వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశగోని వెంకటయ్య మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రత కోసం, ప్రజలకు తాగునీటి సరఫరా కోసం అహర్నిశలు కష్టపడే పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ మెన్ ల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. వారి శ్రమను గుర్తించి, దసరా పండుగ సందర్భంగా వారి కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ చిన్న కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, వారి సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. పండుగలు అనేవి ఆనందాన్ని పంచుకునేవని, కష్టపడే ప్రతి కార్మికుడిని గౌరవించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆయుష్ మిషన్ క్రింద 7 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లాలో ఆయుష్ విభాగంలో వివిధ పోస్టుల భర్తీ

అక్టోబర్ 26 వరకు దరఖాస్తుల స్వీకరణ

దరఖాస్తులను ఐడీఓసీ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో అందజేయాలి



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్–19** ఖమ్మం జిల్లాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో జాతీయ ఆయుష్ మిషన్ క్రింద పబ్లిక్ హెల్త్ ప్రోగ్రామ్స్ నిర్వహణకు వివిధ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టు ఒకటి, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు మూడు, డైటీషియన్ పోస్టు ఒకటి, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టు ఒకటి, యోగా ప్రొఫెషనల్ పోస్టు ఒకటి ఉన్నాయని తెలిపారు. పోస్టులను బట్టి నెలకు రూ. 60,000 చొప్పున పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్‌కు, రూ. 40,000 చొప్పున ఆయుష్ మెడికల్ ఆఫీసర్‌కు, రూ. 20,000 చొప్పున డైటీషియన్‌కు, రూ. 28,000 చొప్పున యోగా ప్రొఫెషనల్‌కు వేతనం చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సైకోసోషల్ కౌన్సెలర్‌కు ఒక్కో సెషన్‌కు రూ. 500 చొప్పున చెల్లిస్తారని, సంవత్సరానికి కనీసం 200 విజిట్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆయుర్వేద, యునాని, హోమియోపతి లేదా నాచురోపతిలో పీజీ డిగ్రీ కలిగి ఉండాలని తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు సంబంధిత ఆయుష్ వైద్య విధానంలో డిగ్రీతో పాటు నాలుగున్నర సంవత్సరాల కోర్సు, ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, డైటీషియన్ పోస్టుకు బి.ఎస్సీ న్యూట్రిషన్ డిగ్రీ, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టుకు మాస్టర్ ఇన్ సోషల్ వర్క్ (మీఎస్‌డబ్ల్యూ) పీజీ డిగ్రీ ఉండాలని తెలిపారు. యోగా ప్రొఫెషనల్ పోస్టుకు డిగ్రీ లేదా నాచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా కలిగి ఉండాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు



**హైదరాబాద్ :** తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్, వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది.రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్–ఖమ్మం–నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది.మరోవైపు, ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం–18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పాత జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్త జాబితాలో చోటు కోసం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2026 నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబర్ 30న తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే ఏడాది మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అయితే, పోలింగ్ తేదీలను ఎన్నికల సంఘం విడిగా ప్రకటించాల్సి ఉంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయంగా కీలకంగా మారాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి సమన్వయకర్తల నియామకం వరకు వేగంగా అడుగులు వేస్తున్న పార్టీ.. ఇప్పుడు పట్టభద్రుల మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించింది. ఓటర్ల నమోదు ప్రక్రియను ఎంత సమర్థంగా నిర్వహిస్తారు? క్షేత్రస్థాయిలో నేతలంతా ఎంత సమన్వయంతో పనిచేస్తారు? అన్న అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## చింతపల్లి మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలి

రైతన్నలు, యువత బంగారు భవిష్యత్తుతో ముందుకు సాగాలి: కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి



**చింతపల్లి అక్టోబర్ 19 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం):** చింతపల్లి మండల ప్రజలందరికీ విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని, తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి, పదవ రోజు విజయదశమిగా ఎంతో వైభవంగా జరుపుకునే పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, అందరి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలు సమృద్ధిగా చేతికి వచ్చి రైతన్నల కళ్ళలో ఆనందం వెల్లివిరియాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులు చదువుల్లో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దసరా పండుగ స్ఫూర్తితో ప్రజలంతా ఐక్యమత్యంతో, సోదరభావంతో మెలగాలని, చింతపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఆదర్శ మండలంగా నిలవాలని, తన వంతుగా మండల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

# టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**నిజామాబాద్ :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో జరుగనున్న పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24, 26 తేదీలలో పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష జరిపారు. పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. 24న అసిస్టెంట్ సైంటిస్టు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని అన్నారు. 26వ తేదీన కూడా అవే సమయాలలో అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. జిల్లాలో 24వ తేదీ నాటి పరీక్షకు 90 మంది అభ్యర్థులు, 26వ తేదీ నాటి పరీక్షకు 190 మంది హాజరు కానున్నారని తెలిపారు. కాపీయింగ్, లీకేజీలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.



ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పరీక్షకు సంబంధించి ఉదయం 8.00 గంటల నుండే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని, నిమిషం ఆలస్యం అయినా అనుమతించబడరని తెలిపారు. మధ్యాహ్నం సెకండ్ సెషన్ పరీక్షకు సంబంధించి 12.30 గంటల నుండి లోనికి అనుమతించడం జరుగుతుందని, 2.00 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం లోనికి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వంటివి తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. కాగా, పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందికి సంబంధించిన బంధువులు ఎవరూ పరీక్ష రాయడం లేదని వారి నుండి ధృవీకరణ పత్రం తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఏ చిన్నపాటి అవాంతరం, గందరగోళానికి తావు లేకుండా సాఫీగా పరీక్షలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కొనసాగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్కో ఎస్.ఈ ని ఆదేశించారు. సమయానుకూలంగా రవాణా వసతి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని, తాగునీరు, టాయిలెట్లు తదితర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 24మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్లను నియమించాలని, చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరు కూడా పరీక్షా కేంద్రం లోనికి సెల్ ఫోన్ తీసుకువెళ్లకూడదని స్పష్టం చేశారు. అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ లిట్మస్ టెస్ట్

**హైదరాబాద్ :** రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది. తరువాత సీఎం ఆయనే : ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్ధం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు



తెలియచేశాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ఎన్నికల హామీల అమలుతో సక్రమంగా పనిచేసింది అని ఆర్ఆర్ సర్వే ప్రకారం జనాలు కితాబు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ సర్కార్ ఇచ్చిన మాట మేరకు హామీలు నెరవేర్చింది అని 54.94 శాతం మంది చెబుతూ జై కొట్టారు. అదే కాంగ్రెస్ ఎన్నికల హామీల విషయంలో అంత కచ్చితంగా అమలు చేయడం లేదన్న భావనలో జనాలు ఉన్నారనడానికి ఆ పార్టీకి 19.78 శాతం ప్రజల మద్దతు దక్కడం ఒక ఉదాహరణగా చూడాలని అంటున్నారు. లిట్మస్ టెస్ట్ అంటే అన్నంలో ఒక మెతుకుని పట్టడం లాంటిది. ఖైరతాబాద్ లో ఉప ఎన్నికలు జరగలేదు. జనం మూడ్ ఇదీ అని ఆర్ఆర్ సర్వే తన నివేదిక బయటపెట్టింది. దాని ప్రకారం చూస్తే అక్కడ ఉప ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారు అని 36.89 శాతం ఓటు షేర్ దక్కుతుందని ఈ సర్వే వెల్లడిస్తోంది. అదే కాంగ్రెస్ కి 34.78 శాతం ఓటు షేర్ దక్కి రెండో ప్లేస్ లో ఉంటుందని తేటతెల్లం చేసింది. ఇవన్నీ పక్కన పెడితే గత రెండున్నరేళ్ల బట్టి కేసీఆర్ అయితే జనంలో లేరు, ఆయన పెద్దగా సభలు సమావేశాలు కూడా నిర్వహించలేదు. కానీ ఆయన తదుపరి సీఎం అని జనాలు అంటున్నారు. అలాగే బీఆర్ ఎస్ హామీలు బాగా నెరవేర్చింది అని సమర్ధిస్తున్నారు. సరికొత్త రాజకీయ సరళిగా : బీఆర్ఎస్ పాలన బెస్ట్ అని ప్రశంసిస్తున్నారు. మరి ఎన్నికల ముందు కనుక కేసీఅర్ జనంలోకి వచ్చి ప్రచారం చేస్తే ఇంకా ఈ సానుకూలత పెరుగుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ఆర్ ఆర్ సర్వే అయితే జనం నాడిని పట్టుకుంది అని అంటున్నారు. అధికార పార్టీలకు యాంటీ ఇంకెంబెన్సీ అన్నది పెరగడం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఒక సరికొత్త రాజకీయ సరళిగా ఉంది. ఒక అయిదేళ్లకు మాత్రమే ప్రభుత్వాన్ని జనాలు ఎన్నుకుంటున్నారు. రెండోసారి చాన్స్ ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు, అది తమిళనాడులో ఇటీవల ఎన్నికల్లో వెల్లడైంది. ఏపీలో వరుస మూడు ఎన్నికల్లో అలాగే జరిగింది. రేపటి ఎన్నికల్లో తెలంగాణాలో అదే జరుగుతుందా అంటే ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే అవును అన్న మాట వస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# తెలంగాణ కరెంట్ సంక్షోభం

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలకు పరిష్కారాల కంటే కారణాలను వెదకడానికే ప్రయత్నిస్తోంది. అప్రకటిత విద్యుత్ కోతలు, విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ చీఫ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయడం, ప్లాంట్‌లో ఉత్పత్తి నిరంతర పర్యవేక్షణ కోసం ఏకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను డిప్యూట్ చేయడం వంటివి సమస్య పరిష్కారానికి కాకుండా.. ఓ నరేషన్ కోసం అన్నట్లు ఉన్నాడన్న అభిప్రాయం వినిపిస్తోంది. అసలు సమస్యకు అధికారులను మాత్రమే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తప్పుకునే ప్రయత్నం చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సస్పెండ్ అయిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెబుతున్న పాలకులు, సదరు అధికారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉంటే అసలు అంత కీలకమైన స్థానంలో ఎందుకు కొనసాగించారనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే విద్యుత్ రంగంలో తలెత్తుతున్న ప్రతి సమస్యకూ అధికారుల నిర్లక్ష్యం , గత ప్రభుత్వ సానుభూతిపరుల కుట్ర ఉందనే ప్రకటనలు చేస్తూ వస్తోంది. మొదట్లో నమోదైన అప్రకటిత విద్యుత్ కోతల సమయంలోనూ కొందరు సిబ్బంది కావాలనే కోతలు విధిస్తున్నారనే ఆరోపణలు చేశారు. ఒకవేళ క్షేత్రస్థాయి వ్యవస్థలో అటువంటి అనుమానాలు నిజంగానే ఉంటే, మూడేళ్ల కాలంలో పాలనా వ్యవస్థపై పట్టు సాధించడంలో, తమ మాట వినేలా యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యుత్ సంక్షోభం , ప్లాంట్లలో ఉత్పత్తి మందగమనానికి కేవలం ఒక్క అధికారిని సస్పెండ్ చేసి, ఐఏఎస్ అధికారులను పర్యవేక్షణకు పంపితే సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదని రంగానికి చెందిన నిపుణులు విశ్లేషిస్తున్నారు. బొగ్గు సరఫరా వ్యవస్థ, భోపాల్ హెవీ ఎలక్ట్రికల్స్ పనుల పురోగతి, మెయింటెనెన్స్ సమస్యలు , బొగ్గు బంకర్లలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలు వంటి అనేక కార్యాచరణ సవాళ్లను సమర్థవంతంగా



నిర్వహించడంలో విఫలమై, చివరకు నిందను అధికారులపై నెట్టేయడం సమర్థనీయం కాదని విమర్శకులు మండిపడుతున్నారు. సమర్థులైన అధికారులను సరైన స్థానాల్లో నియమించుకోలేకపోవడం , పాలనాపరమైన పర్యవేక్షణ కొరవడటం ప్రభుత్వ నిర్వహణా లోపమే తప్ప వేరొకటి కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. రాజకీయ ఆరోపణలు, సస్పెన్షన్ల చర్యలు కేవలం కారణాలు అవుతాయి కానీ.. పరిష్కారం కాదు. విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తిని పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతి లోపానికీ అధికారులను లేదా ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ పోతే, అది ప్రభుత్వ ప్లానింగ్ లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నంగానే ప్రజలు భావిస్తారు. ప్రజలు వాతావరణ పరిస్థితుల్ని .. ఎల్‌నినోను అంచనా వేసి పాపం ప్రభుత్వం అనుకోరు. ఎందుకంటే వారికి కష్టం వస్తే ప్రభుత్వాన్నే మొదట తిట్టుకుంటారు.

## జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్** రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూహిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ సందర్భంగా సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి ----

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా

ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలనీ అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించారు. మొత్తం( సాధారణ )16 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఏ,వో యూనస్,జిల్లా అధికారులు పాల్గొన్నారు

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ.

## మంత్రి శ్రీధర్ బాబు.

**కమాన్ పూర్,** తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ వేడుకలు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రాత్రి కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల, కిష్టం పల్లె, గుండారం, రాజేంద్రనగర్ గ్రామాల్లో సభ్యుల బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగ సద్దుల బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మల మధ్య మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, బతుకమ్మలకు హారతి ఇచ్చారు. మహిళలు ఆటపాటలతో సంబరంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, జంగిలి పోచాలు, ఉపసర్పంచులు రఫీ సోహెల్, అంబిరి రాజేందర్, ఇనగంటి రామారావు అంబిరి శ్రీనివాస్ సుతారి రాజేందర్ పూల నర్సాగౌడ్, కమ్మ గోన చౌదరి గౌడ్, నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మలో మంత్రి శ్రీధర్ బాబు ఫోటో

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్కు చెందిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆయన సతీమణి సద్దుల బతుకమ్మ సందర్భంగా పేర్చిన బతుకమ్మలో తమ అభిమాన నాయకుడు శ్రీధర్ బాబు యొక్క ఫోటో పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మంత్రి వర్యులు శ్రీధర్ బాబు ముఖ్య అనుచరుడు జెమినీ గౌడ్ కుటుంబ సభ్యులు ఆదర్శనగర్ ప్రజలు వినూత్న రీతిలో శ్రీధర్ బాబు చిత్రపటాన్ని బతుకమ్మలో ప్రదర్శించి తమ అభిమానాన్ని చాటారు. రాబోయే రోజుల్లో ప్రజలకి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని,వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆదర్శ నగర్ దుర్గామాత మండపంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తా

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కుమార్ గౌడ్**

**కమాన్ పూర్ (పాలకుర్తి) :** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తమ ప్రధమ ధ్యేయమని పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామ దికి చెందిన బాలగోని కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయనకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుల సూచన మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమిస్తూ రామగుండం ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఠాగూర్ కుమార్ గౌడ్ కు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శీను బాబు మరియు ఎం ఎస్ రాజు ఠాగూర్ జిల్లా కార్యదర్శి పదవి అప్పగించడం జరిగిందని. వారి ఆశలను వమ్ము చేయకుండా పార్టీ బలోపేత్తమే ప్రధమ ధ్యేయంగా పనిచేస్తూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారని అన్నారు.

## జమ్మికుంటలోని జ్యువెలరీ వర్క్ షాప్‌లో

## భారీ అగ్ని ప్రమాదం..

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ విజయలక్ష్మి జ్యువెలరీ వర్క్ షాప్ లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా వంటలు చెదరేగడంతో వర్క్ షాప్ లోని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనతో స్థానిక వ్యాపారస్తులలో ఆందోళన నెలకొంది. సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వర్క్ షాప్ లోని ఫర్నిచర్, బంగారు ఆభరణాలు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. మంటలు వ్యాపిస్తున్న సమయంలో వర్క్ షాప్ యాజమాని, సిబ్బంది, అప్రమత్తమై కొంత జ్యువెలరీ ఫర్నిచర్ వస్తువులను బయటికి తీసుకు వచ్చినట్టుగా వారు తెలిపారు. దీనితో మరింత నష్టం జరగకుండా యాజమాన్యం సిబ్బంది అప్రమత్తుతో కొంతమేర నివారించగలిగారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు విచారణ చేపడుతున్నారు..

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

## -- మంత్రికి ఘనంగా స్వాగతం

**కమాన్ పూర్/మంథని :** మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి, శ్రీ లలితాంబిక, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు దుద్దిళ్ల మారుతి, వొజ్జల గణేష్, పల్లి మురళి ల ఆధ్వర్యంలో వేద పాఠశాల విద్యార్థులు వేద మంత్రాలతో మంత్రికి స్వాగతం పలికారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి శ్రీధర్ బాబు తీసుకుంటున్న నిర్ణయాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల్లో శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఫ్యూచర్ సిటీకి భద్రతా భరోసా

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక పోలీసు వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.



**విస్తారమైన ప్రాంతానికి పోలీసు పర్యవేక్షణ**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధి సుమారు 4,337.19 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో పెరుగుతున్న పట్టణీకరణ, నివాస ప్రాంతాలు, పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం కమిషనరేట్ పరిధిని మూడు లా అండ్ ఆర్డర్ జోన్లుగా విభజించారు. మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల జోన్ల పరిధిలో మొత్తం 22 శాంతిభద్రతల పోలీస్ స్టేషన్లు, నాలుగు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ విస్తృత పరిధిలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, నేరాలపై వేగంగా స్పందించడం, ప్రజల భద్రతను పర్యవేక్షించడం కమిషనరేట్ ప్రధాన బాధ్యతలుగా ఉండనున్నాయి. సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక విభాగాల సేవలు కూడా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. కమిషనరేట్ ఏర్పాటుతో పోలీసు పరిపాలనలో సమన్వయం పెరగడంతో పాటు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో భద్రతా అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

**2030 నాటికి పెరగనున్న జనాభా అవసరాలకు అనుగుణంగా..**

ఫ్యూచర్ సిటీ పరిసర ప్రాంతాలు రాబోయే సంవత్సరాల్లో వేగంగా అభివృద్ధి చెందనున్న నేపథ్యంలో పోలీసు వ్యవస్థపై బాధ్యతలు కూడా పెరగనున్నాయి. అందుబాటులో ఉన్న నివేదిక ప్రకారం, ఈ ప్రాంతంలో 2030 నాటికి జనాభా 25 నుంచి 30 లక్షల వరకు చేరవచ్చని అంచనా. జనాభా పెరుగుదలతో పాటు నివాస సముదాయాలు, కార్యాలయాలు, పరిశ్రమలు, వాణిజ్య కేంద్రాలు విస్తరించే అవకాశముంది.

ఈ పరిస్థితుల్లో నేరాల నియంత్రణ, రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మహిళలు, పిల్లల భద్రత, అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన వంటి అంశాల్లో పోలీసు యంత్రాంగం కీలక పాత్ర పోషించనుంది. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా నివాసితులు, ఉద్యోగులు, వ్యాపారులు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంపొందించవచ్చు.

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి భద్రత కీలకం**

భారత్ ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలు, వాణిజ్య కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలంటే మౌలిక సదుపాయాలతో పాటు సమర్థవంతమైన భద్రతా వ్యవస్థ కూడా అవసరం. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభం ప్రాధాన్యత సంతరించుకుంది. నగరం విస్తరించే కొద్దీ పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావడం, నేరాలపై నిఘా పెరగడం, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో స్పందించడం అవసరమవు తుంది. ప్రత్యేక కమిషనరేట్ ద్వారా ఆయా అంశాలను సమగ్రంగా పర్యవేక్షించేందుకు పరిపాలనా పరమైన వ్యవస్థ ఏర్పడింది.

**పోలీస్ కమిషనర్ తరుణ్ జోషికి సీఎం అభినందనలు**

కమిషనరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ తరుణ్ జోషికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను సమర్థంగా నిర్వహించడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం కమిషనరేట్‌కు ముఖ్యమైన బాధ్యతగా నిలవనుంది.

**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సందర్శన**

పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సందర్శించే కార్యక్రమాన్ని చేపట్టారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడం, ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ఈ విశ్వవిద్యాలయం లక్ష్యాల్లో ముఖ్యమైనవి. ప్రస్తుతం ఉద్యోగ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రాయోగిక నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నైపుణ్య విశ్వవిద్యా లయాల ద్వారా విద్యార్థులకు వృత్తి ఆధారిత శిక్షణ అందిం చడం, పరిశ్రమలతో అనుసంధానం పెంపొందించడం, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం కీల కంగా మారింది. విశ్వవిద్యాలయానికి సంబంధించిన నిర్మాణ పనులు, అభివృద్ధి ప్రణాళికల పురోగతిని ముఖ్యమంత్రి పరిశీలించే కార్యక్రమం పర్యటనలో భాగంగా ఉంది.

**ఎన్ఐయుఎం క్యాంపస్‌కు శంకుస్థాపన**

ఫ్యూచర్ సిటీ పర్యటనలో భాగంగా యాచారం మండలం పరిధిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపట్టేలా పర్యటనను రూపొందించారు. పట్టణ ప్రణాళిక, నగరాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలకు సంబంధించి పట్టణ నిర్వహణ సంస్థల పాత్ర ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఫ్యూచర్ సిటీ వంటి భారీ పట్టణ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ప్రణాళికాబద్ధమైన మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పర్యావరణ పరిరక్షణ, భూముల వినియోగం, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పట్టణ నిర్వహణకు సంబంధించిన సంస్థల అభివృద్ధి కూడా ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలుస్తోంది.

**గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై దృష్టి**

డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై కూడా ముఖ్యమంత్రి పర్యటనలో దృష్టి సారించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామిక సంస్థలు, వ్యాపార ప్రతినిధులను తెలంగాణకు ఆకర్షించడం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిచయం చేయడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశాల్లో ఉన్నాయి. ఈ సదస్సుకు సంబంధించి వేదికల సిద్ధత, రవాణా, భద్రత, వివిధ శాఖల మధ్య సమన్వయం, పెట్టుబడిదారులకు అవసరమైన సౌకర్యాలు వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. పెట్టుబడుల ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావడం, కొత్త పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం వంటి అంశాలకు సదస్సు వేదికగా నిలవనుంది.

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులపై సమీక్ష**

ముఖ్యమంత్రి పర్యటనలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించడం కూడా కార్యాచరణలో భాగంగా ఉంది. రహదారులు, రవాణా సదుపాయాలు, పారిశ్రామిక మౌలిక వసతులు, విద్యాసంస్థలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయంతో ముందుకు సాగడం అవసరం. ప్రణాళికాబద్ధమైన నగర నిర్మాణంలో భద్రత, ఉపాధి, విద్య, పెట్టుబడులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు పరస్పరం అనుసంధానమై ఉంటాయి. ఈ అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయడం ద్వారా ఫ్యూచర్ సిటీని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. మొత్తంగా, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం తెలంగాణలో పట్టణ భద్రతా వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యత కలిగిన పరిణామంగా నిలిచింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఎన్ఐయుఎం క్యాంపస్, గ్లోబల్ సమిట్ ఏర్పాట్లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి దృష్టి సారించడం ద్వారా భద్రత, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం స్పష్టమవుతోంది.

# ఎండ వెలుతురు, పౌష్టికాహారం ఆటపాటలే పిల్లల ఎముకలకు బలం

పిల్లల్లో ఎముకలు దృఢంగా ఎదగాలంటే తగినంత సూర్యరశ్మి, పౌష్టికాహారం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం ఎంతో అవసరం. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, టీవీలతో ఎక్కువ సమయం గడుపుతూ ఆరుబయట ఆటలకు దూరమవుతున్నారని, దీనివల్ల వారి శారీరక ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచ బాలల ఎముకల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాధాన్యాన్ని కిమ్స్ హాస్పిటల్స్? కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.రోషన్ కుమార్ జైస్వాల్ వివరించారు.




కిమ్స్

**ఎముకల బలానికి విటమిన్–డి కీలకం**

పిల్లల ఎముకలు, దంతాలు దృఢంగా ఉండటానికి విటమిన్–డి కీలక పాత్ర పోషిస్తుంది. శరీరం ఆహారం నుంచి కాల్షియంను గ్రహించడానికి ఇది సహాయపడుతుంది. విటమిన్–డి లోపం తీవ్రమైతే ఎముకలు బలహీనపడటం, మృదువుగా మారటం, ఎదుగుదలలో సమస్యలు తలెత్తడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. చిన్నారుల్లో రికెట్స్ అనే వ్యాధి వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఎముకలు, కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత, ఎదుగుదల మందగించడం, శారీరక కార్యకలాపాల్లో త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే ఇవి ఇతర సమస్యల వల్ల కూడా రావచ్చని, వైద్యపరీక్షల ద్వారా అసలు కారణాన్ని గుర్తించాలని సూచించారు.

**ఎండలో కొంతసేపు.. మైదానంలో మరికొంతసేపు**

సూర్యరశ్మి తగిలినప్పుడు చర్మంలో సహజంగా విటమిన్–డి తయారవుతుంది. అయితే చర్మం రంగు, కాలం, సూర్యరశ్మి తీవ్రత, దుస్తులు తదితర అంశాల ఆధారంగా ఇది మారుతుంది. అందువల్ల పిల్లలకు ఎంతసేపు ఎండ తగలాలనే విషయంలో ఒకే సమయ పరిమితిని అందరికీ వర్తింపజేయలేము. ఎండలో చర్మం కాలిపోయేంతసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

“పిల్లలను ప్రతిరోజూ కొంతసేపు ఆరుబయట ఆడుకునేలా ప్రోత్సహించాలి. పరుగు పందాలు, సైక్లింగ్, బంతి ఆటలు, వయసుకు తగిన క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎముకలు, కండరాలు బలపడటంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఆటలు పిల్లల్లో చురుకుదనాన్నిపెంచి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడతాయి” – డా.రోషన్ కుమార్ జైస్వాల్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్,

**ఆహారంలోనూ పోషకాలు ఉండాలి**

ఎముకల ఆరోగ్యానికి సూర్యరశ్మితో పాటు సమతుల ఆహారం కూడా అవసరం. పాలు, పెరుగు, జున్ను వంటి కాల్షియం అధికంగా ఉండే పదార్థాలను పిల్లలకు అందించాలి. గుడ్లు, కొవ్వు అధికంగా ఉండే చేపల్లో విటమిన్–డి లభిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గింజలు కూడా పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి. విటమిన్–డి, కాల్షియం అదనంగా కలిపిన పాలు, ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవచ్చు. శాకాహారం మాత్రమే తీసుకునే పిల్లల్లో విటమిన్–డి, కాల్షియం తగిన మోతాదులో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. వైద్యుల సలహా లేకుండా విటమిన్–డి మందులు లేదా సప్లిమెంట్లను అధిక మోతాదులో ఇవ్వకూడదు.

**లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు**

పిల్లల్లో ఎముకలు లేదా కీళ్ల నొప్పులు ఎక్కువకాలం కొనసాగడం, కండరాల బలహీనత, తరచూ అలసిపోవడం, ఎదుగుదలలో ఆలస్యం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. అవసరాన్ని బట్టి వైద్యులు పరీక్షలు నిర్వహించి, విటమిన్–డి లోపం ఉందో లేదో నిర్ధారిస్తారు. ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా సమస్యలు తీవ్రం కాకుండా నివారించవచ్చు.

**తల్లిదండ్రులదే కీలక బాధ్యత**

పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలి. మొబైల్ ఫోన్లు, టీవీల ముందు గడిపే అనవసర సమయాన్ని తగ్గించి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యమివ్వాలి. పౌష్టికాహారం, తగిన నిద్ర, క్రమబద్ధమైన శారీరక శ్రమకు ప్రోత్సాహం అందించాలి. బాల్యంలోనే ఎముకలు దృఢంగా ఎదిగితే భవిష్యత్తులో మెరుగైన ఎముకలు, కండరాల ఆరోగ్యానికి పునాది పడుతుంది. “మంచి ఆహారం.. సంతోషంగా ఆటలు.. దృఢమైన ఎముకలు” అనే సందేశంతో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

## తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

-మొదటిపేజీ తరువాయి

అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్–కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

**నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం**

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 వీ+ఐ), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పుతున్న వారిపై ‘హైడ్రా’ సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

## ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ

-మొదటిపేజీ తరువాయి

పేర్కొంది. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కన్వీనర్‌గా ఉంటారని వివరించింది.

**ఇవీ కేబినెట్ సబ్‌కమిటీ విధులు**

ఇటీవల మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు మంత్రివర్గ ఉపసంఘం ఎల్‌నినో పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు ఇస్తుందని ఉత్తర్వుల్లో సర్కార్ పేర్కొంది. రానున్న రోజుల్లో సాగు, తాగునీరు, విద్యుత్, పశుగ్రాసం కొరత, రిజర్వాయర్లు, నిధుల నిర్వహణ కీలకం కానున్న తరుణంలో ఆయా శాఖల మంత్రులతో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ప్రజలు చేయాల్సిన పనులు, కేంద్ర సహకారం వంటి అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చిస్తుందని వివరించింది.

**ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైంది. వర్షాభావం కారణంగా సుమారు 11.18 లక్షల ఎకరాల్లోని పంటలు చేతికందే అవకాశం లేదనే అంచనాల నేపథ్యంలో? వివిధ శాఖల పరిధిలోని పరిస్థితుల నివేదికలను సేకరించి, ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

**రూ.20వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీ కోసం విజ్ఞప్తి**

ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కన్నా 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు అంచనా వేశారు. సుమారు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు కూడా సర్కారు అంచనా వేస్తోంది. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాలని ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీని కేటాయించాలని కూడా కోరింది. ఎల్?నినోను ఎదుర్కొనేందుకు ఇప్పటికే అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాజాగా కేబినెట్ నిర్ణయం మేరకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేసేందుకు డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో సబ్?కమిటీని ఏర్పాటు చేసింది.

## భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. 34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ – సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నారు. నారాయణ పురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు. సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో రీ–సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు




-మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై ఇప్పటికే ‘వెలుగు’ దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.



## మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు..!

అగ్ర కథానాయకుడు వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ‘ఆదర్శకుటుంబం --ూఖ 47’.. అనే ప్రకటన వచ్చిన నాటినుంచీ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మొదలయ్యాయి. అత్యంత వినోదాత్మకంగా, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలతో కూడిన కథాంశంతో త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్నారు. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా సోమవారం ఈ సినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. ‘మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు.. నలగాలీ పూలూ ఒళ్లు.. అరవాలీ మంచం కోళ్లు’ అంటూ సాగే ఈ రొమాంటిక్ మాస్ గీతాన్ని వెంకటేశ్, నివేదా పేతురాజ్‌లపై చిత్రీకరించారు. ఈ పాటలో వెంకీ, నివేదాల స్క్రీన్ ప్రెజన్స్, కెమిస్ట్రీ, ఉత్సహభరితమైన వారి అభినయం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను తమన్ స్వరపరచగా, ధనుంజయ్ సీపాన, రణినారెడ్డి ఆలపించారు. భాను మాస్టర్ నృత్య రీతుల్ని సమకూర్చారు. త్వరలోనే ట్రైలర్ విడుదల కానున్నది. శ్రీనిధిశెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రవి కె.చంద్రన్.



## నాని బ్లడీ రోమియో షూటింగ్ షురూ..

### ఇంతకీ లొకేషన్ ఎక్కడో తెలుసా..?

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్ట్స్ మూవీ బ్లడీ రోమియో (దీశ్రీశీసీఎం =శీఎవశీ)పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది.  ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట. ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని  టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనె పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నాని ఈ సారి సూపర్ స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు బ్లడీ రోమియో టీం ఇటీవలే రిలీజ్ చేసిన వీడియో ద్వారా క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. నాని ఇందులో గ్యాంగ్‌స్టర్ నుంచి చెఫ్‌గా మారిన వ్యక్తిగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. స్టైలిష్ హెయిర్ అండ్ బ్లాక్ గూగుల్స్ లో మేకోవర్ అయిన నాని లుక్‌తోపాటు సుజీత్ టీం ఫుడ్ ట్రక్‌పై.. దీశ్రీశీసీఎం =శీఎవశీ.. ఎష్ట్రవ ఖఓఎష్ట్రవఅ ూజూవఅ ూశీశీఅ అని రాసిన వీడియోను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది.

## ‘జైలర్ 2’ బాక్సాఫీస్ సునామీ.. మూడు రోజుల్లోనే రూ.317 కోట్లకు పైగా వసూళ్లు!



సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘జైలర్ 2’ థియేటర్లలో భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద రికార్డుల దిశగా సాగుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.317.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది.ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘జైలర్ 2’ తొలి వారాంతంలోనే భారీ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో రజనీకాంత్‌కు ఉన్న క్రేజ్ ఈ సినిమాకు పెద్ద బలంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మంచి స్పందన లభిస్తుండటంతో పలు ప్రాంతాల్లో థియేటర్లు ప్రేక్షకులతో సందడిగా కనిపిస్తున్నాయి. అందుబాటులో ఉన్న వసూళ్ల అంచనాల ప్రకారం, మూడు రోజుల్లో భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్, రూ.144.60 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. విదేశీ మార్కెట్లలోనూ సినిమా మంచి ప్రదర్శన కనబరుస్తుండటంతో ప్రపంచవ్యాప్త వసూళ్లు రూ.317.15 కోట్లకు చేరినట్లు సమాచారం. శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 14,604 షోల ద్వారా ‘జైలర్ 2’ రూ.47.8 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రాంతాలవారీగా వసూళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు 7,802 షోల ద్వారా రూ.34.6 కోట్ల నెట్ వసూళ్లు, తెలుగు రాష్ట్రాలు 2,100 షోల ద్వారా రూ.8.50 కోట్ల నెట్ వసూళ్లు, ఉత్తర భారతదేశంలో 4,554 షోల ద్వారా రూ.4.25 కోట్ల నెట్ వసూళ్లు, కర్ణాటకలో కన్నడ వెర్షన్ ద్వారా 148 షోలతో రూ.45 లక్షల నెట్ వసూళ్లు సాధించినట్టు తెలుస్తుంది. ఈ లెక్కలను బట్టి తమిళనాడులో సినిమా ప్రభావం ఎంత బలంగా ఉందో అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ గణనీయమైన వసూళ్లు నమోదవడం చిత్ర బృందానికి ఊరటనిచ్చే అంశం. భారతదేశంతో పాటు విదేశీ మార్కెట్లలోనూ ‘జైలర్ 2’ మంచి వసూళ్లు సాధిస్తున్నట్లు సమాచారం. అమెరికా, బ్రిటన్, గల్ఫ్ దేశాలు, ఆస్ట్రేలియా, మలేషియా వంటి ప్రాంతాల్లో సినిమాకు ఆదరణ లభిస్తోంది. మూడో రోజు ఒక్కరోజే విదేశాల్లో రూ.47.5 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ నివేదికలు పేర్కొంటున్నాయి.దీంతో ఇప్పటివరకు ఓవర్సీస్ మార్కెట్‌లో మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.147.50 కోట్లకు చేరినట్లు అంచనా. భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్ వసూళ్లు కలిపితే ప్రపంచవ్యాప్తంగా మొత్తం రూ.317.15 కోట్ల గ్రాస్ నమోదైనట్లు సమాచారం.

## రాపో ప్రపంచంలోకి రితేశ్ దేశ్‌ముఖ్

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం ‘=ూ్రూా 23’(వర్కింగ్ టైటిల్). దర్శకునిగా రామ్ డెబ్యూ సినిమా కావడంతో దాదాపు వందకోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మాత కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇదిలావుంటే.. ఇందులోని ఓ కీలక పాత్రను బాలీవుడ్ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ పోషిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఆయన పాల్గొన్నట్లు చిత్రబృందం సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేసింది. ఏక్ విలన్, రైడ్ 2, రాజా శివాజీ చిత్రాలతో అద్భుతమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న రితేష్ దేశ్‌ముఖ్ తమ సినిమాలో భాగం కావడం పట్ల చిత్రబృందం ఆనందం వెలిబుచ్చింది. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో తీసిన ఓ వీడియోను కూడా విడుదల చేశారు. సినిమా కోసం నిర్మించిన భారీ సెట్‌నీ, రితేశ్ దేశ్‌ముఖ్ సెట్‌లోకి అడుగుపెడుతున్న దృశ్యాలను ఈ వీడియో పొందుపరిచారు. ఈ సినిమా ఓ సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందని, రితేష్ పాత్ర విభిన్నంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: తిరునవుక్కరసు, సంగీతం: సామ్ సీఎస్.



Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com